

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 08 మార్చి 2026 పేజీలు : 04




మోహిని అవతారంలో దర్శనం ఇస్తున్న శ్రీవారు

## మోహన నరసింహుడు

- మోహినీ రూపంలో దర్శనం ఇచ్చిన ఖాద్రీషుడు

**కదిరి, మార్చి 7 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు మోహినీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మైమరపించే సోయగాలు, అమృత బాండాగారం ధరించి మోహిని రూపుడైన శ్రీవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంతోపాటు తిరవీధులు సందడిగా మారాయి. ఉదయం యాగశాలలో నిత్య పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సంధ్యా సమయంలో స్వామివారికి మోహినీ అలంకారం గావించారు. పాల కడలిని ముగించిన అనంతరం ఉద్భవించి అమృతాన్ని రాక్షకులకు దక్కకుండా చేయడానికి శ్రీ మహా విష్ణువు మోహినీ అవతారం దాలుస్తారు. శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో నరసింహస్వామి అవతారం ఒకటని భక్తులకుచాటడానికి నరసింహుడు మోహిని అలంకారంలో కనువిందు చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో అన్ని రోజుల్లోనూ శ్రీవారు తిరువీధుల్లో మాత్రమే విహరిస్తారు. మోహినీ ఉత్సవం రోజున కోరిన భక్తుల ఇంటికి వెళ్లి దర్శనం ఇస్తారు. శనివారం రాత్రి ఆలయం నుంచి బయల్దేరిన శ్రీవారు, తిరిగి ఆలయ ప్రవేశం గావించేది ఆదివారం సాయంత్రం కళ్లా స్వామివారు ఆలయానికి చేరుకుంటారు. వాలు జడతో వయ్యారాలు వలుకుతూ మల్లెల సౌరాలు వెంట రాగా మిరిమిట్లు గొలిపే విద్యుత్ దీపాల అలంకరణలో శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.

**నేడు ప్రజా గరుడ సేవ :**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఖాద్రి లక్ష్మీనరసింహుడు ఆదివారం ప్రజా గరుఢ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం నిత్య పూజ అనంతరం గ్రామ సేవ నిర్వహిస్తారు. సంధ్య సమయంలో శ్రీవారు భక్తులకు తిరువీధుల్లో దర్శనం ఇస్తారు. ఈ ఉత్సవానికి ఓ ప్రత్యేకత ఉంది బ్రహ్మగరుఢ సేవను అన్ని బ్రహ్మోత్సవాల్లో ఒక్కరోజు మాత్రమే నిర్వహిస్తారు. భక్తుల కోరిక మేరకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు కనుక ప్రజా గరుఢ సేవ అని పిలుస్తారు.

## పసలూరులో ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలించిన కలెక్టర్



గ్రామస్తులతో మాట్లడుతున్న కలెక్టర్ ఆనంద్

**బుక్కరాయసముద్రం మార్చి 7 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పసలూరు గ్రామంలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం పనులను శనివారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లడుతూ ఆర్డీఎస్ఎస్ పథకంద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. విద్యుత్ స్తంభాలు డిటిఆర్‌లను ఏర్పాటు చేసే సమయంలో ఏపీఎస్పీడిసిఎల్ అధికారులకు సహకరించాలని గ్రామస్థులకు సూసించారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకంద్వారా వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు గురించి వారికి అవగాహన కల్పించారు.శిర్డీసాయి ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య తేదికి అనుగుణంగా మిగిలిన పనులను పూర్తిచేయడానికి అదనంగా కనీసం 90 బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌తో మాట్లడుతూ గ్రామానికి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని,ఉప్పరపల్లి నుండి పసలూరు మీదుగా పూలకుంట వరకు రోడ్డువేయాలని కలెక్టర్‌కు వివరించారు.ఆయన సానుకూలంగా స్పందిస్తూ 6 నెలల్లో బస్సు ఏర్పాటు చేస్తామని,బిటి రోడ్డు మంజూరు చేస్తామని గ్రామస్తులకు హామీఇచ్చారు.ఈ పర్యటనలో భాగంగా రేకులకుంట గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంను,ప్రైమరీ స్కూల్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలలో వయసుకు తగ్గ ఎత్తు.బరువు,పిల్లలు ఉన్నారా అని పరిశీలించారు.పిల్లలకు నాణ్య మైన పౌష్ఠికాహారం, మధ్యాహ్న భోజ నం అందిస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మంచి భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెవి రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, ఏఈ మహబూబ్‌భాష తదితిరులు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలెక్టర్

## రాకెట్లలో శ్రీకృష్ణదేవరాయల తామ్ర శాసనాలు లభ్యం..!

- నిర్ధారించిన మైసూర్‌లోని భారత పురావస్తుశాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి
- క్రీ॥శ॥1527 నవంబర్ 5వ తేదీన కార్తీక సోమవారం రాయించారని వెల్లడి
- పరిశోధనల వివరాలు వెల్లడించిన చరిత్రకారుడైన ఉపాధ్యాయుడు కె.గోపి

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో విజయనగర సామ్రాజ్యా దీశులు శ్రీకృష్ణ దేవరాయల తామ్ర శాసనాలు లభించాయని బుక్కపట్నంకు చెందిన చరిత్రకారుడైన ఉపాధ్యాయులు కె.గోపి శనివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... రాకెట్ల గ్రామానికి చెందిన తూమాటి సుధాకర్ ఇంట్లో ఈ తామ్ర (రాగి) శాసనాలు లభ్యంకాగా ఆయన రెండు రోజుల క్రితం వాటిని ఫోటోలు తీసి కర్నాటక రాష్ట్రం మైసూరులోని భారత పురావస్తుశాఖ శాసన విభాగం డైరెక్టర్ మునిరత్నంరెడ్డికు వాట్సాప్ ద్వారా పంపారన్నారు. ఆయన వాటిని పరిశీలించి అవి విజయనగర సామ్రాజ్యా దీశులు శ్రీకృష్ణదేవరాయలు రాయించిన ప్రశస్తి శాసనాలుగా గుర్తించారన్నారు. వాటిని క్రీ॥శ॥1527వ సంవత్సరం నవంబర్ 5వ తేదీన కార్తీక సోమవారం రోజున రాయించారని అవి తెలుగు, సంస్కృత నాగరి భాషలలో ఉన్నా యన్నారు. ఈ శాసనాలు శ్రీకృష్ణదేవరాయల ఘనతను, యుద్ధ విజయా లను, దక్షిణ భారత దేశంలోని ప్రసిద్ధ దేవాల యాలు శ్రీశైలం, కాంచీ, వెంకటాద్రి (తిరుమల) శ్రీరంగం, గోకర్ణ, రామేశ్వరం ఇతరత్రాలకు రాయలవారు చేసిన ధానాలు, ఇచ్చిన కానుకల గురించి వివరిస్తున్నాయని కె.గోపి తెలిపారు. మహా భాష్యకారుడు, యజుర్వేద పండితుడైన చెన్ను భట్టార్యులకు శ్రీకృష్ణదేవ రాయలు కడప జిల్లాలోని రాజుపాలెం మండలం లోగల దద్దనాల గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చినట్లు శాసనాలలో రాయబడిందని తేల్చారన్నారు. ఇప్పటికే భారత పురావస్తుశాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీకృష్ణదేవరాయల శాసనాలు దాదాపు ముప్పైదాకా గుర్తించిందని తాజాగా వీటి గుర్తింపుతో ఉమ్మడి అనంతపురం జిల్లా శ్రీకృష్ణదేవరాయల సామ్రాజ్యంలో కీలక ప్రాంతంగా ఉండేదనే విషయం మరోసారి నిరూపితం అయిందని చరిత్రకారుడు కె.గోపి వివరించారు.



రాకెట్ల గ్రామానికి చెందిన తూమాటి సుధాకర్ ఇంట్లో బయటపడిన శ్రీకృష్ణదేవరాయల తామ్ర శాసనాలు

## కోట్లాది రూపాయల ఇంటి స్థలాలపై ఖద్దరు చొక్కాల కన్ను




అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర విలేకరులతో బాధిత ప్లాట్ల యజమానులు ఆవేదన వెల్లబోసుకుంటున్న దృశ్యాలు

- ❖ రాచానపల్లిలోని తిరుమలనగర్‌లో దౌర్జన్యాలు
- ❖ 18 ఏళ్ల కిందట 162 మంది కి ఇళ్ల పట్టాలిచ్చారు.
- ❖ ఇప్పుడు అందులో కొందరు ఇల్లు కూడా కట్టుకున్నారు.
- ❖ ఆ స్థలాలకు ఇప్పుడు మేమే వారసులం అంటూ కొందరు వివాదం సృష్టిస్తున్నారు వారి వెనుక కొందరు నేతలు చక్రం తిప్పుతున్నారు.
- ❖ లబోదిబో అంటున్న ప్లాట్ల యజమానులు జిల్లా అధికారులు స్పందించేది ఎన్నడూ?





**అనంతపురం, మార్చి 7, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా కేంద్రానికి సమీపంలో రాచనా పల్లె వద్ద తిరుమల నగర్ లో కోట్లాది రూపాయల విలువ చేసే 162 ప్లాట్లను దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు కొందరు ఖద్దరు నాయకులు తెర వెనుక ఉండి నడిపిస్తున్నారు. 18 ఏళ్ల కిందట తిరుమల నగర్ అనే వెంచర్లో ప్లాట్లు కొనుగోలు కొందరు ఇల్లు కూడా కట్టుకున్నారు. ఖాళీ స్థలాలకు చుట్టూ కంచె కూడా వేసుకున్నారు. ఆ స్థలాలన్నీ న్యాయ సలహాలు కూడా తీసుకొని రిజిస్టర్స్ కూడా చేయించుకుని అతి కష్టం మీద ఇళ్లను నిర్మించుకునే పనిలో ఉన్నారు.. 1972లో పట్టాదారులు వెంచర్ వేసిన గుడిపూడి ఆంజనేయులు అనే వ్యక్తితో కొనుగోలు చేస్తే ఇప్పటివరకు ఎవరు ఆ ప్లాట్ల వద్దకు రాని వ్యక్తులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో 144 సర్వే నెంబరు భూమి తనదేనని, ఆ భూమికి తామే వారసులమంటూ కొంతమంది దౌర్జన్యంగా గత గురువారం స్థలాల వద్దకు వచ్చి ఖాళీ స్థల చుట్టూ కంచె వేయడం , బెదిరింపులకు తీయడం ఆ ప్రాంతంలో కలకలం రేకిస్తోంది . ఒక్కొక్కరు నాలుగు సెంట్లు చొప్పున 18 ఏళ్ల కిందట కొనుగోలు చేసిన ప్లాట్ల యజమానులు భయోందనలకు గురియవుతున్నారు. తెర వెనక ఉండి ఈ తతంగాన్ని నడిపిస్తున్న బడా నాయకులు ఎవరన్నది అంతు పట్టడం లేదు. అనంతపురం రూరల్ లో వందల కోట్ల విలువచేసే పాపంపేట భూ వివాదం తరహాలోని రాచానపల్లె లో తిరుమల నగర్ ప్లాట్ల కు బహిరంగంగా ప్రయత్నించడం, స్థలాల కంచే వేసి బెదిరింపులకు దిగడం చర్చనీయాం శంగా మారింది. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో కూడా బాధితులు తాజాగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అనంతపురం రూరల్ మండలం రాచాయన పల్లి పంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 144 లో 1972 నందు తిరుమల నగర్ పేరుతో ఏర్పాటుచేసిన వెంచర్ లో కొనుగోలు చేసిన అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ఒక్కొక్క ప్లాటు నాలుగు సెంట్లు ప్రకారము ఎంతో కూడ బెట్టుకున్న డబ్బులు వెచ్చించి కొనుగోలు చేశారు. లబ్ధిదారులు అయితే సదరు వెంచర్ వేసిన యజమానికి విక్రయించిన భూ యజమానుల యొక్క వారసులలో ప్రస్తుతం తమ తండ్రి ఆనాడు సంతకం పెట్టలేదని మాకు చెందిన మూడు ఎకరాల భూమి ఇంకను ఉందని కాబట్టి దానికి వారసులు మేమే అని బకాయిస్తున్నారని, వారి వెనుక కొందరు నాయకులు ఉండి నడిపిస్తున్నారని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఆ ప్లాట్ లలో ప్రస్తుతం గృహాలు నిర్మించుకొని జీవిస్తున్న ప్రజల మధ్య ఆందోళన కలిగించే స్థాయిలో భూకబ్జా దారులు భయోత్పాతం సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాచన పల్లికి చెందిన ఒక చర్చి ఫాదర్ నాగరాజు అనే వ్యక్తి సదరు స్థలాల వారసులమని దౌర్జన్యం చేస్తున్న వారి తరఫున ఒకాల్త పుచ్చుకొని గట్టి ప్రయత్నం చేస్తున్నారని ప్లాట్ల యజమానులు ఆరోపిస్తూ విలేకరులకు కూడా తమ బాధను చెప్పుకున్నారు. రాచన పల్లె లో సర్వేనెంబర్ 144 లో 3.06 ఎకరముల భూమి గొల్ల గౌరమ్మ, గొల్ల బాలన్న అను వారికి చెందిన వారసులకు ఇంకనూ అందులో భూమి మిగిలి ఉందని భూకబ్జాదారులు వాదిస్తున్నట్లు తెలిసింది. అందులో3.06 ఎకరాలలో ఒకటి పాయింట్ ఐదు సున్నా ఎకరాల భూమి ను 2018 నందు రాచన పల్లె కి చెందిన వైసిపి నాయకుడు అయినా ధనుంజయ యాదవ్ లావాదేవీలు జరుపుటకు గాను జిపి రాయించడం జరిగిందని మిగిలిన 1.56 ఎకరముల భూమి తమకు చెందుతుందని కాబట్టి ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాలు మావేనని వారసులమంటూ కొందరు కొత్త వివాదానికి తెర లేపడం వివాద అంశంగా మారింది. 18 ఏళ్ల కిందట వెంచర్లో కొనుగోలు చేసిన ప్లాట్ ల యజమాను తెలియకుండా దౌర్జనముగా ప్రవేశించి ఆ స్థలాలకు కంచ ఏర్పాటు చేసుకొని గత మూడు రోజులుగా భయాందోళన కలిగించుతున్నారని బాధిత ప్లాట్ల యజమానులు గోడు పోసుకుంటున్నారు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్న జిల్లా కేంద్రానికి సమీపంలో ఇంత దౌర్జన్యమా? ఇలా అయితే ఎలా బతకాలి అంటూ కూలి నాలి చేసుకునే పేదలు, ఉద్యోగులు, వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని ఇప్పటికి కొందరికే తెలిసింది ఆ ప్లాట్ల యజమానులు అందరికీ తెలిస్తే పెద్ద వివాదమే అవుతుంది.. ఆ ఫ్లాట్లకు సంబంధించి యజమానులకు అందరికీ సమస్య తెలియజేసి అందరూ కలిసి ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కలవాలని ఆలోచనలో బాధిత పట్టాదారులు ఉన్నారు.ఈ విషయమై అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగా డాక్యుమెంట్లు తీసుకొని పరిశీలిస్తామని పోలీస్ అధికారులు చెబుతున్నట్లు తెలిసింది. ఇది మరో పాపంపేట భూకబ్జా బాగోతం అని, సదరు బాలన్న సదరు వెంచర్ వేసిన యజమానికి 1976 సంవత్సరంలోనే భూమిని విక్రయించి సంతకం చేయడం జరిగిందని అయితే ప్రస్తుతం బాలన్నకు చెందిన వారసులు మాత్రం ప్రస్తుతము నా తండ్రి సంతకము పెట్టలేదని కాబట్టి మా తండ్రికి చెందిన భూమి ఇప్పటికీ మాదేనని బాధిస్తూ ప్లాట్లు ఓనర్లకు ఎటువంటి నోటీసులు కోర్టు ఉత్తర్వులు అధికారులు అనుమతులు పోలీసులు అనుమతులు లేకుండా దౌర్జనముగా ప్రవేశించి కంచ ఏర్పాటు చేసి భీభత్సంగా ప్రవర్తించడం జరుగుతున్నది అని పలువురు ప్లాట్ల యజమానులు చెబుతున్నారు. కొంతమంది వైసీపీ నాయకులు తెరవెనక ఉండి బాగోతం నడిపించుతున్నారని , ఈ విషయంలో పూర్తిగా విచారణ చేపట్టి అందుకు బాదులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు ప్లాట్ల యజమానులు కోరుతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తక్షణం చర్యలు తీసుకొని తమ స్థలములలో ప్రవేశించి కంచ ఏర్పాటు చేసిన దౌర్జన్యం చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితులు కోరుతున్నారు.

## ఆర్డీటీ సంస్థ గురించి కేంద్రం సంకుచితంగా ఆలోచించడం మానుకోవాలి

- -5 దశాబ్దాలుగా వెనుకబడ్డ అనంతపురం జిల్లాకు చేసిన సేవలు గుర్తించాలి
- -సీఎం చంద్రబాబు ఢిల్లీవెళ్లి ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించేలా చొరవ చూపాలి
- -ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరించేంత వరకు ఆర్డీటీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి
- -విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి
- -9న ఉరవకొండలో సేవ్ ఆర్డీటీ ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

ఆర్డీటీ స్వచ ్ఛంధ సేవా సంస్థ గురించి కేంద్ర ప్రభుత్వం మతాలను అంటగట్టి సంకుచితంగా ఆలోచించడం మానేసి గడిచిన 50 సంవత్సరాల కాలంలో సంస్థ కరువు పీడిత, వెనుకబడిన అనంతపురం జిల్లాకు చేసిన సేవలను గుర్తించి విదేశీ నిధులు సమకూర్చుకోవడానికి అవసరమైన ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ పరిరక్షణ,

మిగతా 4లో...

## పేదలకు సొంతిల్లు.! సాకారం ఓ సొల్లు..!

### పేదల స్థలాలు..పెద్దల గృహాలు..!

- 'నోటు' మాట..అనర్హులది అదే బాట..!
- 564 మంది స్థలాల లబ్ధిదారుల్లో అర్హులెందరో..?
- స్థలాల కోసం ఇంకా 684 మంది ఆశావహుల ఎదురుచూపు



ప్రభుత్వ లేఔట్‌లో అసంపూర్తి నిర్మాణాలు



గృహనిర్మాణశాఖ మంజూరు చేయకపోయినా చేపట్టిన నిర్మాణాలు

**యాడికి(తాడిపత్రి), మార్చి7, ప్రభాతవార్త**

నిరుపేదలకు సొంతింటి సౌకర్యం కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగా యాడికి మండల కేంద్రంలో నివసిస్తున్న 564 మంది నిరుపేదలకు ప్రయోజనం చేకూరేలా 14.42 ఎకరాల్లో ఇంటి స్థలాలను కేటాయించారు. పేదలందరికీ ఇళ్లు అనే సంకల్పంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 2022-23 వరకు 319 మందికి మాత్రమే ఇళ్లు మంజూరు చేశారు. అప్పట్లో గృహాలు లేనివారి నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటి ఆధారంగా గ్రామాల్లో విచారణ చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అర్హులందరికీ ఇళ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రవేశ పెట్టినా దళారుల జోక్యంతో అనర్హులను అందలం ఎక్కించారు. అప్పటికే గ్రామంలో సొంతిల్లున్న అనర్హులకు అధిక శాతం ఇంటి స్థలాలు కట్టపెట్టడంతో కొందరు నిర్మాణాలపై ఆసక్తి చూపకపోగా, ఇంకొందరు స్థలాలను అనధికారికంగా అమ్మేసుకోగా, మరి కొందరు ఇల్లు మంజూరయ్యే వరకు వేచిచూసి ఆ తర్వాత మొత్తం ఇతరులకు అమ్మేసుకోవడంతో అర్హులకు అన్యాయం జరుగుతోంది. ఇంకా రెట్టింపు సంఖ్యలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు కార్యాలయాలకు వస్తుండటంతో అర్హులెవరో..అనర్హులెవరో అనే సందిగ్ధ పరిస్థితి నెలకొంది.

**:పేదల స్థలాలు..పెద్దల గృహాలు..!**

యాడికి మండల కేంద్రంలోని పిన్నేపల్లిరోడ్డులో 10.65 ఎకరాల్లో ఏర్పాటు చేసిన లేఔట్‌లో 433 మంది పేదలకు ఇంటి స్థలాలను ఏర్పాటు చేశారు. ఇందులో 362 మంది అర్హులను ఎంపిక చేసి ఇంటి స్థలాలను కేటాయించారు. వీరిలో 224 మందికి ఇళ్లు మంజూరు చేయగా 176 మంది మాత్రమే ఇళ్లు పూర్తి చేసుకున్నారు. అలాగే చందన రోడ్డు లేఔట్‌లో 2.92 ఎకరాల్లో 102 మందికి స్థలాలు కేటాయించి 67 మందికి ఇళ్లు మంజూరు చేయగా 27 మంది మాత్రమే పూర్తి చేసుకున్నారు. ఇక అదే చందన రోడ్డులోని మరో 0.85 ఎకరాల లేఔట్‌లో 29 మందికి ఇంటి స్థలాలు కేటాయించారు. ఈ 29 మందిరి ఇళ్లు మంజూరు చేస్తూ ఎలాంటి ఉత్తర్వులు రాకపోయినా 15 మంది వరకు ఇంటి నిర్మాణాలు చేపట్టడం విశేషం. మంజూరు కాకపోయినా ఇళ్లు ఎందుకు నిర్మించుకుంటున్నారని అడిగితే తమకు కేటాయించిన స్థలాలను పలుకుబడి, నాయకుల అండదండలున్న వారికి ఎక్కడ కట్టబెడతారోననే భయంతో నిర్మాణం చేపట్టి వదిలేస్తున్నామని చెబుతుండటం విశేషం. అంటే ఇంటి స్థలాల లబ్ధిదారుల్లో వందకు 48 మంది కూడా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. చాలా మంది ఇంటి బేసుమట్టం పూర్తి చేసి, అప్పటి వరకు గృహ నిర్మాణ శాఖ నుంచి బిల్లు పొంది అలాగే వదిలేస్తున్నారు. అనర్హులైన లబ్ధిదారులతో అనధికారికంగా స్థలాలు, ఇళ్లు కొనుగోలు చేస్తున్న వారి సంఖ్య ఇటీవల పెరిగిపోతోంది. లబ్ధిదారులతో కొనుగోలు చేసిన వారు కొన్నేళ్ల తరువాత ఇంటి పన్ను, కరెంటు బిల్లు

మిగతా 4లో...

## జామియా మసీదులో కే.ఎం.షకిల్ షఫీ ఘనంగా ఇఫ్తార్ విందు





ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు, ముస్లీం సోదరులు

**అనంతపురం, మార్చి 7, (ప్రభాతవార్త బ్యూరో)**



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అయిన జామియా మసీదు ముతవల్లి కె.యం. షకీల్ సఫీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ విందులో భారీగా ముస్లిం మైనారిటీలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులతో కలిసి షకీల్ సఫీ, తదితర నేతలు ఇఫ్తార్ చేశారు. అనంతరం మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో (దువా) పాల్గొని రాష్ట్ర సౌభాగ్యం కోసం ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినం మనందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం నగర మేయర్ వసీం , మాజీ వక్ఫ్ జిల్లా అధ్యక్షులు రిజ్వాన్ , కార్పొరేటర్లు శ్ జనబలం బాబా,, సైఫుల్ల బేగ్, రహంతుల్లా, ఇషాక్ మదని, మాజీ గ్రంథాలయం చైర్మన్ గౌస్ అహ్మద్ , మెహ ఫీల్ తాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ హర్షద్, వేముల నదీమ్, సిపిఐ పార్టీ సీనియర్ నేత జాఫర్, సిపిఎం పార్టీ సీనియర్ నేత వలి, అంగడి ఇషాక్, జనసేన నాయకులు కాలేషా, ఐఎంఎం మహబూబ్ బాషా, హెల్పింగ్ హాండ్స్ షబ్బీర్, జాఫర్ భాయ్,లెక్చరర రహమతుల్లా, ఖాజీ అబ్దుల్ మజీద్ మాసూం బాబా దాన్ సాదిక్ వందలాదిమంది జమాత్ ప్రముఖులు హాజరయ్యారు.

02ATP27_02ATP27.qxd 07-03-2026 PM 10:23 Page 1



# అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు : డి.ఎస్.పి మహేష్

## కార్డన్ అండ్ సెర్చ్ లో 55 ద్విచక్ర వాహనాలు సీజ్





కౌన్సిలింగ్ ఇస్తున్న డిఎస్పి మహేష్ , స్వాధీనం చేసుకున్న వాహనాలు

**హిందూపురం మార్చి 7 ప్రభాతవార్త**

అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని, నేరాల నియంత్రణకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు హిందూపురం డిఎస్పి కేవీ మహేష్ తెలిపారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ కాలనీలో తెల్లవారుజామున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. తెల్లవారుజాము నుండి ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాలను తనిఖీచేసి, ముఖ్యంగా రౌడీ షీటర్లు, శాంతిభద్రతలకు విఘాతంకలిగించే వ్యక్తుల ఇళ్లను పరిశీలించారు. నెంబర్ ప్లేట్లు, రికార్డులు లేని వాహనాలను సీజ్‌చేశారు. 55ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేసిన అనంతరం, డి.ఎస్.పి. గ్రామసభనిర్వహించిప్రజలకు నేరాలపై అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు పకడ్బందీ సోదాలు నిర్వహిస్తున్నామని ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సామాజిక చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాలు వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని కుటుంబ వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలియజేశారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కుసమాచారం అందించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తిలేదని డిఎస్పీ స్పష్టం చేశారు. 40 మంది సిబ్బందితో డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలు, మొబైల్ స్కానింగ్ డివైసెస్, ఫింగర్ ప్రింట్ స్కానర్లు వినియోగించారని తెలిపారు. పాత నేరస్తుల వివరాలను సేకరించి రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చారు. నెంబర్‌ప్లేట్లు, రికార్డులులేని వాహనాలను సంబంధిత పోలీస్‌స్టేషన్లలోఉంచి పరిశీలన జరుగుతోంది. సరైన రికార్డులు చూపని వారిపై 102 సి ఆర్ పిసి ప్రకారంకేసులు నమోదు చేస్తామని తెలిపారు రౌడీ షీటర్ల కుటుంబ సభ్యులు వారిపై నిఘా ఉంచి వారిని సత్ప్రవర్తన మార్గంలో నడిపించాలి. పోలీసులకు సహకరించాలి అన్నారు. మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటామని, సమాజానికి హానికరమైనటువంటి వాటి జోలికి వెళ్ళమని ఈ సందర్భంగా డిఎస్పీ మోడల్ కాలనీ యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. పోలీసుల విధులకు, ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రతి ఏరియాల్లో సోదాలు కొనసాగుతాయి. నేరాలు, రౌడీయిజం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు కరీం, జనార్ధన్, ఎస్సైలు శ్రీధర్, మునీర్ అహ్మద్, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# అనధికారిక మెడికల్ షాపులపై జిల్లా డ్రగ్ అధికారులు దాడులు



మెడికల్ షాప్ లో తనిఖీలు చేస్తున్న అధికారులు

**రాయదుర్గం మార్చి 07 ప్రభాతవార్త**

రాయదుర్గం పట్టణంలో అనధికారికంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులు ఆర్ఎంపి వైద్యుల క్లినిక్లను జిల్లా డ్రగ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా బళ్ళారి రోడ్డు లోని కేర్ క్లినిక్ విష్ణు మెడికల్స్ సిద్దేశ్వర మెడికల్స్ తదితర మెడికల్ షాపుల్లో అనధికారికంగా పర్మిషన్ లేని మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహిస్తున్నట్లు అడిషనల్ లేడీ వీర కుమార్ రెడ్డి ఇన్స్పెక్టర్ మాధవి బృందాలతో కలిసి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేధికారికంగా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్న నకిలీ మందులు పై సమాచారం, ఫిర్యాదుల రావడంతో దాడులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు దీంతో అధికారులు దాడులు నిర్వహిస్తున్న సమాచారం అందుకున్న అనేక మెడికల్ షాప్ లు మూతపడ్డాయి యజమానులు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు రాయదుర్గం పట్టణంలో 45 మెడికల్ షాపులు ఉండగా ఒక్క షాపులో కూడా ఫార్మసిస్టులు లేకుండానే మందులు అమ్మకాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మెడికల్ షాపుల్లో అనుభవం లేని వర్కర్స్ ఉండడంతో మందులు చీటీల్లో ఒకదానికి బదులుగా ఇంకొకటి ఇవ్వడంతో రోగులు ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు

# నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరేహళ్ మార్చి 7 ప్రభాతవార్త**



మంజునాథ్ (34) భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మంజునాథ్(34) భౌతికకాయానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. శనివారం ఆయన ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు, మిత్రులతో కలిసి మృతుడి స్వగృహంకు చేరుకొని భౌతికకాయాంకు పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. రాయదుర్గం పట్టణం బయటపేట ఏరియాకు చెందిన మృతుడు శుక్రవారం రాత్రి ఆకస్మిక మరణం చెందిన విషయం మృతుడి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు తమ పరివారంతో మృతుడి స్వగృహం చేరుకొని నివాళులర్పించి ఆయన దహన సంస్కారాలకోసం మృతుడితండ్రికి వాల్మీకి సంక్షేమ సేవాసమితి ఆధ్వర్యంలో అధ్యక్షులు న్యాయ సలహాదారులు, సభ్యులతో కలిసి రూ.10100 లు అందజేశారు. ఆ యువకుడి అకాల మృతి తమకెంతో బాధ కలిగిస్తోందని మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, వాల్మీకి యూత్ హరీష్ కుమార్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, నాగరాజు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, తదితరులు ఉన్నారు.

# కేజీబీవీలో ప్రవేశాల కోసం ధరకాస్తులు స్వీకరణ

**ఇంచార్జ్ యస్ ఓ. ఖురే షాబేగం**

**బ్రహ్మసముద్రం మార్చి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ భాలికల విద్యాలయంలో 2026 ,2027 విద్యా సంవత్స్నర ప్రవేశాల కోసం ఈ నెల 12 నుండి ధరకాస్తులు స్వీ కర్ని చ ను న్నట్లు ఇంచార్జ్ యస్ ఓ ఖురే షాబేగం పత్రికా ముకంగా తెలియజేశారు ఈ సంద్నర్భ గా ఎస్ ఓ మాట్లాడుతూ ఆరో తరగతి ఇంటర్ మొదటి (బై పి సి )సంవత్స్నర చేరగోరు విద్యార్థులు 7 నుండి 10వతరగతి వరకు ఖాళీ సిట్లబర్తీకి ఏప్రిల్ ఒకట వ తేదివరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆమె తెలియ చేసారు అదేవిదంగా ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13.న విడుదల చేసి 13నుంచి 17 వరకు విద్యాలయాల్లో విద్యార్థుల ధ్రువ పత్రాలు పరిశీలన చేయబడునని ఆమె తెలియ చేయ్యడ జరిగింది.

# నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

## రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి.సురేష్ కుమార్




సమావేశంలో మాట్లాడుతున్న జి సురేష్ కుమార్

**బుక్కపట్నం, మార్చి 7, ప్రభాత వార్త:**

కార్పొరేట్ సంస్థలు లేదా ఇతర వస్తు తయారీ దారులు సురక్షితమైన నాణ్యమైన ఉత్పత్తులు అందించినప్పుడే వినియోగదారుడు నమ్మకంతో కొనుగోలు చేస్తాడని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి సురేష్ కుమార్ తెలియజేశారు. శనివారం ఉదయం బుక్కపట్నం డైట్



కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు

కళాశాల నందు ప్రపంచ వినియోగదారుల రక్షణ దినోత్సవం మార్చి 15 పురస్కరించుకొని డైట్ కళాశాల అధ్యాపకులు శివరాం అధ్యక్షతన ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు భద్రత మరియు నాణ్యతను కాపాడటం ప్రతి సంస్థ యొక్క ప్రధాన బాధ్యత అని మార్కెట్లో అందుబాటులో ఉండే ఉత్పత్తులు సురక్షితమైన ప్రమాణాలతో తయారవుతున్నాయా లేదో ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వినియోగదారులు కొనుగోలు చేసే ముందు ప్రతి వస్తువు యొక్క భద్రత , నాణ్యత ప్రమాణాలు, సరైన విధానం గడువు తేదీ చివరి తేదీ తదితర అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా సివిల్ సప్లై అధికారి పి సింధు మాట్లాడుతూ వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే ప్రతినిత్యం కొనుగోలు చేసే వస్తువు యొక్క రసీదును భద్రపరుచుకుని సమస్య ఉత్పన్నమైతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు రామిరెడ్డి క్యాప్కో ఈసీ మెంబర్ చిన్న తంబి చిన్నప్ప, ధర్మవరం మండలం ఇన్ఫర్మేషన్ సెంటర్ జనార్ధన, జిల్లా వినియోగదారుల సంఘం జాయింట్ సెక్రటరీ రామలక్ష్మి డైట్ కళాశాల విద్యార్థి అధ్యాపకులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో కారు బీభత్సం

**కళ్యాణ్ దుర్గం టౌన్, మార్చి 7, ప్రభాతవార్త**




ప్రహరీ గోడను ఢీకొట్టడంతో కారు ముందు భాగం దెబ్బతిన్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణ దొడగట్ట రోడ్డులో ఓ మైనర్ బాలుడు అతివేగంతో కారు నడుపుతూ శుక్రవారం రాత్రి సాంఘిక సంక్షేమ శాఖ రిటైర్డ్ డీడీ సత్యనారాయణ ఇంటి ప్రహరీ గోడను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జవగా, గోడ దిమ్మెలు పడి మూడు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాణనష్టం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు ఆ విద్యార్థిని పోలీసులకు అప్పగించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి తమకు న్యాయం చేయాలని బాధితుడు సత్యనారాయణ కోరారు.

# ధ్యానంతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగు పడుతుంది

**కంబదూరు, మార్చి 7, ప్రభాతవార్త**



ధ్యానంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పిరమిడ్ మాస్టర్ ఫక్రుద్దీన్

ధ్యానంతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని పిరమిడ్ మాస్టర్ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. కంబదూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం విద్యార్థినీలకు ధ్యానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యాన మాస్టర్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా చదువు ,పరీక్ష సమయాల్లో మనసును ప్రశాంతంగా ఉంచుకుంటూ ఏకాగ్రతను పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. కావున ప్రతిరోజు ధ్యానం చేయడం విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు . ధ్యానంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ధ్యానం చేసేటప్పుడు శ్వాస మీద ధ్యాస ఉంచాలని చెప్పారు. అనంతరం విద్యార్థినీలకు ధ్యానం కు సంబంధించి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రూప తదితరులు పాల్గొన్నారు.

# సంతే కొండాపురంలో వైభవంగా లక్ష్మీనరసింహస్వామి విగ్రహ చరప్రతిష్ట

## ఆలయ అభివృద్ధికి పాలబండ్ల శ్రీరాములు విరాళం

**బ్రహ్మసముద్రం మార్చి 07 ప్రభాతవార్త**



బ్రహ్మసముద్రం మండలం, సంతే కొండాపురం గ్రామంలోవెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ చర ప్రతిష్టాకార్యక్రమం శనివారం అత్యంత వైభవంగాజరిగింది. ఈఆధ్యాత్మికవేడుకలో తెలుగుదేశం పార్టీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా పాలబండ్ల శ్రీరాములు తన ఉదారతను చాటుకున్నారు. ఆలయ అభివృద్ధిలోభాగంగా, నశ్వుత్ ప్రహరీ గేట్ నిర్మాణానికి తన వంతు సహాయంగా 18,000 రూపాయల నగదును విరాళంగా అందజేశారు.



విరాళామందిస్తున్న కన్వీనర్ దృశ్యం

అనంతరం ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు శ్రీరాములు సేవా దృక్పథాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేష్, సర్పంచ్ వనిత మల్లికార్జున, డీలర్ నల్లమల, డీలర్ సీనప్ప, డీలర్ చన్న మల్ల, అయకట్ చైర్మన్ శ్రీరాములు, బిఆర్ వెంకటేశులు, వార్డ్ నెంబర్ లక్ష్మన్న, దండు తిప్పే స్వామి, సుగేపల్లి చనమల్ల, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాన్ని దర్శించిన మెట్టు

**కనేకల్ మార్చ్ 7 ప్రభాతవార్త**



పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల దేవస్థానాన్ని వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ సీతారాముల స్వామివారి విగ్రహ మూర్తులను భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామివారికి పూజలు నిర్వహించి, అనంతరం ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మెట్టు గోవింద్ రెడ్డి, కనేకల్ పట్టణంలో ఇంత అద్భుతంగా దేవాలయ నిర్మాణం జరగడం ఆనందదాయకమని తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక శాంతి కలిగించే విధంగా ఆలయం నిర్మించబడిందని, ఇలాంటి పుణ్యక్షేత్రాలు సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెకుర్తి జయరాం రెడ్డి , గరడచేడు గోపాల్ రెడ్డి, మారంపల్లి మారన్న, మాల్యం బ్రహ్మానందం రెడ్డి , ఎర్రగుంట కేశవరెడ్డి, ఆలూరు చిక్కన్న, గంగాలపురం ముత్తు , లక్ష్మిరి హల్లి నాగరాజు మరియు వైఎస్ఆర్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి భావంతో కొనసాగింది.

# సమాజంలో సమాన హక్కులు సాధిస్తాం..


## బాల్య వివాహానికి దూరంగా ఉంటాము..... .మహిళా దినోత్సవం 20 రోజుల కార్యక్రమంలో...బాలికలతో ర్యాలీ , ప్రతిజ్ఞ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.

**గోరంట్ల మార్చి 7 ప్రభాత వార్త**

మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు"బేటీ బచావో – బేటీ పడావో చట్టం మరియు మహిళల భద్రత" పై అవగాహన కార్యక్రమం లో భాగంగా సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆదేశానుసారం ఈరోజు ఐసీడీఎస్ మరియు విద్యా శాఖ సంయుక్తంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు బాలికలతో ర్యాలీ నిర్వహించారు. బాలికల విద్య, బాల్యవివాహాల పై స్లోగన్స్ తో ప్రజలకు అవగాహన నిర్వహించారు. మన సమాజంలో అమ్మాయిలకు సమాన హక్కులు, విద్య మరియు భద్రత చాలా ముఖ్యమైనవి. పిసిపి



మానవహారం చేపట్టిన దృశ్యం

ఎన్డిటి చట్టం ద్వారా గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణను నిరోధించడం మరియు ఆడపిల్లల రక్షణ చేయడం ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లలను కాపాడటం, చదివించడం మరియు వారికి సమాన అవకాశాలు కల్పించడం గురించి ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీనిర్వహించి ప్రజల్లోఅవగాహన కల్పించారు. ర్యాలీలో నినాదాలు చెబుతూ, మహిళల భద్రత మరియు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి సందేశం ఇచ్చారు. అమ్మాయిలను గౌరవించడం, వారికి భద్రత కల్పించడం మన అందరి బాధ్యత.బస్టాండ్ కూడలిలో బాలికలు మానవ హారంగా ఏర్పడి బాల్య వివాహాల కు వ్యతిరేకంగా , బాల్య వివాహ రహిత గోరంట్ల గా మారుస్తామని అధికారులు బాలికలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల విద్యాశాఖ అధికారి గోపాల్ , ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఐసీడి ఎస్ కౌన్సిలర్ శివలత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి,మహిళా సంరక్షణ కార్యదర్శి హేమావతి హెడ్ కానిస్టేబుల్స్ శివయ్య, సుబ్రమణ్యం గౌడ్ , ఉపాధ్యాయులు రుక్మిణి,రేఖ, జ్యోతి బాయి,శైలజ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వై.రాంపురంలో వైభవంగా ఎర్రితాతస్వామి రథోత్సవం

## -పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనం, కొనసాగిన అన్నదానం -నేడు పరుష, లంకాదహన మహోత్సవ కార్యక్రమాలు

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**





ఎర్రితాతస్వామి రథోత్సవం జరుగుతున్న దృశ్యం,ప్రత్యేక పూజలందుకొంటున్న ఎర్రితాతస్వామి మూలవిరాట్

మండల పరిధిలోని వై.రాంపురం గ్రామంలో వెలసిన ఎర్రితాతస్వామి రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ చవితి శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 6వ తేది నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ఉత్సవంపై బసవేశ్వరుని ఉత్సమూర్తిని కొలువుదీర్చి ఉత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం పూలు, మామిడి తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించిన బ్రహ్మరథంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఎర్రితాతస్వామి వారి ఉత్సవమూర్తిని తీసుకొచ్చి కొలువుదీర్చి సాంప్రదాయ పూజా కార్యక్రమాలు అనంతరం రథోత్సవం నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో వై.రాంపురం గ్రామం జనసంద్రంగా కనిపించింది. ఉదయం ఆలయ ధర్మకర్త, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పర్యవేక్షణలో రథోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. కాగా బ్రహ్మోత్సవాల్లోభాగంగా ఆదివారం ఉదయం పరుష, రాత్రి లంకాదహన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ పెద్దలు తెలిపారు.

# ఆత్మహత్యా యత్నం చేసిన యువరైతు మృతి

## -వ్యవసాయం అప్పులు రూ.15 లక్షలు పేరుకుపోయిన ఫలితం

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**



మృతి చెందిన రైతు భూమా సోమశేఖర్

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామానికి చెందిన ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన యువరైతు భూమా సోమశేఖర్ (29) మృతి చెందాడు. పాల్తూరు ఎస్ఐ పల్లా మురహరి తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...భూమా సోమశేఖర్‌కు గ్రామంలో 3.5 ఎకరాలు భూమి ఉండగా అందులో వ్యవసాయంచేస్తూ జీవనంసాగిస్తున్నాడని అయితేవివిధ కారణాలతో పంటలు సరిగ్గాచేతికందక అప్పులుపెరిగిపోవడంతో జీవితంపై విరక్తి చెంది గతఏడాది డిసెంబర్12న పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేశాడన్నారు. దీంతో అతనికి కుటుంబ సభ్యులు వివిధ ఆసుపత్రు ల్లో చికిత్స చేయించినా ఫలితం లేకపోయిందని గొంతులో ఇన్‌ఫెక్షన్ కారణంగా శుక్రవారం రాత్రి హావళిగిలోని స్వగృహంలో మృతి చెందాడరన్నా రు. మృతునికి భార్య నిర్మల, ఇద్దరు పిల్లలు ఉన్నారని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహానికి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో శవపరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ వివరించారు.

# రైల్వే లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. కల్పన గుప్తా




మహిళా దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు మరియు అధికారులు

**గుంతకల్ రైల్వే మార్చి 07 ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వే డివిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ( శీదిళిజూజూవీ) అధ్యక్షురాలు మమతా గుప్తా మరియు ఉపాధ్యక్షురాలు సునీత ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ( శీదిళిజూజూవీ ) సంస్థ సభ్యులు, మహిళా రైల్వే ఉద్యోగులు, సీనియర్ అధికారులు, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, అసోసియేషన్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో రైల్వే పాఠశాల విద్యార్థులు అందించిన స్వాగత నృత్యంతో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మహిళా రైల్వే ఉద్యోగుల కోసం బాక్స్ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. వారంరోజుల పాటు కొనసాగిన వేడుకల ముగింపుగా నిలిచింది. పలు పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా డివిజన్ అంతటా మహిళా ఉద్యోగుల ఉత్సాహం, పాల్గొనడం మరియు సాధికారత ప్రతిబింబించాయి.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మార్చి 07 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న మహిళ వైద్య అధికారులు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8న పుట్టపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) తెలిపారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి పి. స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారు. కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అలాగే మహిళల ఆరోగ్యం, పోషణ, జీవనశైలి మరియు సాధికారతపై నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు. అదేవిధంగా మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి వైద్య నిపుణుల ద్వారా అవగాహన కల్పించడంతో పాటు, మహిళలు ఆరోగ్యంగా ఉండే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇవ్వనున్నారు. మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి అభివృద్ధి దేశ అభివృద్ధికి దోహదపడుతుందని ఈ సందర్భంగా తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థినులు పాల్గొననున్నారు.

04ATP13_04ATP13.qxd 07-03-2026 PM 10:48 Page 1



# తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



బ్యాంకు సిబ్బందితో కలిసి హిటాచి కంపెనీ వారికి డిడి అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, మార్చి 7 ప్రభాతవార్త**

తన ఊపిరి ఉన్నంత వరకు తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మరోసారి ముందుకొచ్చారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం ప్రైవేటు హిటాచీలు, జెసిబిలు అద్దెకు తీసుకుని పనులు చేస్తుంటారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రైవేటు హిటాచీలకు చెల్లించే అద్దెలో 30 శాతం మాత్రమే ఖర్చు అయ్యేలా ప్రత్యేక ప్రణాళిక రచించి అమలు చేస్తున్నారు. మున్సిపాలిటీకి తక్కువ అద్దెతో హిటాచిని అద్దెకు ఇచ్చేలా 7 మంది మహిళలతో కలిసి ప్రియాంక చారిటబుల్ సొసైటీని ఏర్పాటు చేసి దాదాపు 50 లక్షల రూపాయలతో హుండాయ్ కంపెనీకి చెందిన హిటాచిని సొసైటీ సభ్యులతో కొనుగోలు చేయించారు. అందులో 25 శాతం 12.50 లక్షల నిధులు సమకూర్చి మిగిలిన 75 శాతం 37.50 లక్షల మొత్తాన్ని కెనరా బ్యాంకులో రుణం ఇప్పించారు. మొత్తం 50 లక్షల రూపాయల చెక్కును టిడిపి కౌన్సిల్ సభ్యులు, ప్రియాంక చారిటబుల్ సొసైటీ అధ్యక్ష, సెక్రటరీలతో కలిసి బ్యాంకు సిబ్బందితో హిటాచి కంపెనీ వారికి డిడి అందచేశారు. తాడిపత్రి మున్సిపాలిటీలో అభివృద్ధి చేయడానికి సహకరించిన బ్యాంకు యాజమాన్యానికి సిబ్బంది, కౌన్సిల్ సభ్యులు, సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తాడిపత్రి ప్రజల సౌకర్యం కోసం, అభివృద్ధి పనుల కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫోన్ ద్వారా తెలియచేశారు.

# అనంతపురం జిల్లాలో వజ్ర ప్రహార్

## 24 బైక్ లు, 2 ఆటోలు, 15 మద్యం సీసాలు స్వాధీనం



శికారి కాలనిలో మాట్లాడుతున్న జిలా ఎస్పీ జగదీష్


**అనంతపురం క్రైమ్ మార్చి 7, ప్రభాతవార్త**

ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా జిల్లా కేంద్రంలో మెగాకార్డన్ డే"... కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో స్వయంగా జిల్లా ఎస్పీ జగదీష్ హాజరయ్యారు. అక్రమంగా విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన 15 మద్యం బాటిళ్లు, రికార్డులు పత్రాలు సరిగా లేని 24 టూవీలర్లు, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. పాత కేసుల్లో నిందితులతో మాట్లాడి గంజాయి, దొంగతనాలు, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళితే గట్టిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు జిల్లా కేంద్రంలోని శికారి కాలనీ, బుడ్డప్ప నగర్ లలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో 100 మంది పోలీసులు, స్పెషల్ పార్టీ బలగాలు పాల్గొన్నాయి. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ మెగా ఆపరేషన్ లో జిల్లా ఎస్పీ పాటు ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్‌లు కలిసి గుర్తించిన ఈ హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలుచేపట్టారు. ఈకాలనీలలో పార్క్‌చేసిన వాహనాలపై తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, తదితర వాహనాల రికార్డులు, పత్రాలు పరిశీలించి పత్రాలు సరిగా లేని 24 టూవీలర్లు, 2 ఆటోలను ఎస్పీ ఆదేశాలతో సీజ్ చేశారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారణ చేపట్టారు. పాత కేసుల్లో ఉన్న నేరస్తుల కదలికలపై సమాచారం సేకరించారు. అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచారు. ఓ ఇంట్లో అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన అక్రమ మద్యం బాటిళ్లు 15 స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ స్థానికులతో సమావేశమై మాట్లాడారు... జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, దొంగతనాలు, రౌడీ కార్యకలాపాలు, ఇతర చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్య, ఉద్యోగం కుటుంబ అభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులపై ప్రభావితం చేస్తుందని వివరించారు. యువత మాదకద్రవ్యాలను వదిలి సానుకూల మార్గంలో జీవించాలన్నారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకమన్నారు.

# పేదలకు సొంతిల్లు..! సాకారం ఓ సొల్లు..!



రూ.70 వేలు చెల్లించినా ముందుకు సాగని నిర్మాణం




పిన్నేపల్లి రోడ్డులో మంజూరు చేసిన 433 ఇంటి స్థలాలు

**మొదటిపేజీ తరువాయి...** తమ పేరున మార్చేలా చూడాలని ఓ ఒప్పందం చేసుకుంటుండటం విశేషం. ఇలాంటి వారు 60 శాతం ఉంటారంటే అతిశయోక్తి కాదు. దీంతో అనర్హుల అనధికార విక్రయాలకు, కొనుగోలుదారులకు పేదలందరికీ ఇళ్లు పథకం పంట పండిస్తోంది. పేదలకు ఉద్దేశించిన ఇంటి స్థలాలను పెద్దలు అడ్డదారిలో దక్కించుకొని, గృహాలు నిర్మించుకొని అమ్ముకోవడం పరిపాటిగా మారింది. అనర్హులు తాము పొందిన ఇళ్లను 'నోటు'మాటగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అర్హులేమో ఇంటి స్థలాల కోసం, ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ఇంకా కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

**:తగ్గుముఖం పట్టని ఆశావహుల సంఖ్య..**

ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకునే ఆశావహుల సంఖ్య ఎప్పుడూ పెరుగుతూనే ఉంటోంది. 14.42 ఎకరాల్లో 564 ఇంటి స్థలాలను ఏర్పాటు చేసి 493 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినా ఇంకా ఆశావహులు పుట్టుకొస్తూనే ఉన్నారు. ఇటీవల ఇళ్లకు, ఇంటి స్థలాలకు దరఖాస్తులు స్వీకరించగా స్థలాలు లేక ఇంటి నిర్మాణం చేపట్టలేకపోతున్నామనే వారి సంఖ్య 684 వరకు ఉందంటే అర్హులకు ఇంటి స్థలాలు దక్కుతున్నట్టా.. లేనట్టా అనేది పాలకులు, అధికారులకే తెలియాలి. ఇంటి స్థలాలకు ఆశావహులు దరఖాస్తు చేసుకునే సందర్భంలో విద్యుత్తు బిల్లు, ఇంటి పన్ను లేనట్లు, గతంలో ఇళ్లు మంజూరు కానట్లు ధృవీకరణ పత్రాలు తీసుకురమ్మని రెవెన్యూ అధికారులు ముప్పతిప్పలు పెడుతున్నారు. మరి ప్రభుత్వం కేటాయిస్తున్న ఇంటి స్థలాలు, ఇళ్లు అమ్ముకునే అనర్హులకు అప్పటికే ఇళ్లున్నప్పటికీ రెవెన్యూ అధికారులు ఇంటిస్థలాలుఎలాకేటాయిస్తున్నారని పలువురు అర్హులుప్రశ్నిస్తున్నారు. పలుకుబడికి, స్థానిక నాయకులఒత్తిళ్లకు, అమ్యామ్యాలకు తలొగ్గినకొందరు రెవెన్యూ అధికారులు అనర్హులకు స్థలాలు కేటాయించి తమ పరపతిని పెంచుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. ఓ రెవెన్యూ అధికారికి గతంలో తలలో నాలుకలా వ్యవహరించిన ఇద్దరు వీఆర్వోల కనుసన్నల్లోనే ఇంటి స్థలాల కేటాయింపు నిరాటంకంగా సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ సిబ్బందిని ఈ లేఔట్‌లలో స్థలాల గురించి ఎవరైనా అడిగితే ఆ ఇద్దరు వీఆర్వోలకే తెలుసని చెబుతుండటం గమనార్హం.

**:ఇళ్ల కేటాయింపు వరకే మా బాధ్యత-లోకేష్, ఏఈ, గృహనిర్మాణ శాఖ, యాడికి.**

ఇంటి స్థలాల కేటాయింపు పూర్తిగా రెవెన్యూ శాఖ పరిధిలోనిది. ఇంటి స్థలం కేటాయించారంటే అర్హులను వారు ఎంపిక చేసినట్లే. అటువంటి వారు ఇంటికి దరఖాస్తు చేసుకుంటే ఇంటి స్థలానికి పట్టా ఉంటుంది కాబట్టి ఇళ్లు కేటాయిస్తాం. ఇళ్ల కేటాయింపు వరకే మా బాధ్యత. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు లబ్ధిదారుల సమక్షంలో జరగాల్సిందే. వారు అనధికారికంగా విక్రయించుకుంటే అది బయటి వ్యవహారం. మాకు సంబంధం లేదు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## - ఎంపి అంబికా లక్ష్మినారాయణ



మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ


**అనంతపురం సిటీ, మార్చి 7 ప్రభాతవార్త**

మహిళలు..మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియుఏ ప్రాంగణంలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ప్రొడక్ట్ ఎక్స్‌పో-2026 కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఎంపి అంబికా లక్ష్మినారాయణ ముఖ్య అతిథిగా హాజరై స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపి లక్ష్మినారాయణతోపాటు జెఎన్టఇయుఏ విసి సుదర్శన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. మహిళా పారిశ్రామిక వేత్తలు వ్యాపార రంగంలో ముందుకు వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి, నూతన ఆవిష్కరణలకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. మహిళా వ్యాపారులను ప్రోత్సహించేందుకై రతన్ టాటా, ఇన్నోవేషన హబ్ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. మమిళలు, విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచనలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వినియోగ దారుల వివాద పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు శ్రీలత, డిఆర్‌డిఏ పిడి శైలజా, నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనురాధ, రూడ్‌సెట్ డైరెక్టర్ విజయ్‌లక్ష్మిలతోపాటు పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

# 9న జరిగే 'సేవ్ ఆర్డీటీ' ధర్నాకు సంపూర్ణ మద్దతు

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

## - పార్టీ శ్రేణులు, లబ్దిదారులు తరలిరావాలని పిలుపు



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

సేవ్ ఆర్డీటీ పేరుతో ఈనెల 9వ తేదీన ఉరవకొండ పట్టణంలో అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ధర్నాలో తాము పాల్గొంటామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. ఆర్డీటీ సంస్థ కరువు పీడిత అనంతపురం జిల్లాలో ఐదు దశాబ్దాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ మేమున్నామంటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ వచ్చిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి, పర్యావరణ, జలసంరక్షణకు ఎంతో కృషి చేసిందన్నారు. అలాంటి సంస్థ విదేశీ నిధులు సమకూర్చుకోవడానికి అవసరమైన ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. సంస్థ జిల్లాకు, జిల్లా ప్రజలకు చేసిన సేవలను గుర్తించి సంస్థ కార్యకలాపాలు నిలిచిపోకుండా, తరలిపోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందన్నారు. 9న జరిగే ధర్నాకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆర్డీటీ సంస్థ ద్వారా లబ్దిపొందిన వారు భారీగా తరలి రావాలని వై.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలి

## - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు



అవార్డులు అందుకున్న విద్యార్థులతో జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, మార్చి 7 ప్రభాతవార్త**

విద్యార్థులు వారి విజ్ఞానాన్ని ఎంచుకుని వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి చేరాలని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ కళాశాల కాలేజ్‌డే ఉత్సవాలు జెఎన్‌టియుఏ ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జెఎన్టఇయుఏ విసి సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏలో విద్యనభ్యసించిన ఎందరో పూర్వపు విద్యార్థులు నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. అలాటి వారిని ఆదర్శంగా తీసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు తనకు నచ్చిన ఫీల్డ్‌ను ఎంచుకుని వారి జీవిత ఆశయాన్ని సాధించాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి విద్యార్థులు, అధ్యాపకులతోపాటు పూర్వ విద్యార్థుల పాత్ర కీలకమని సూచించారు. విద్యార్థులు జ్ఞానంతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, విసి ఓఎస్‌డి దేవన్న, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డితోపాటు కోఆర్డినేటర్లు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించారు. ఈ సందర్భంగాప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందించారు.

# ఆర్డీటీ సంస్థ గురించి కేంద్రం సంకుచితంగా ఆలోచించడం మానుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** తరలిపోకుండా చూడాలన్న డిమాండ్‌తో ఈనెల 9వ తేదీన ఉరవకొండలో అఖిల పక్షం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతోందన్నారు. కేంద్రం ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరిస్తుందని చాలా కాలం వేచి చూడటం జరిగిందని అయినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలే ఉన్నా అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు ఎఫ్‌సీఆర్‌ఏ పునరుద్ధరణ చేయించలేకపోయారన్నారు. ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, విద్య, వైద్యం వివిధ రంగాల్లో చేసిన సేవలు, ప్రజలను చైతన్యవంతులను చేయడం, వారి జీవన ప్రమాణాలు పెంచడానికి చేసిన ప్రయత్నం, ఎయిడ్స్ నియంత్ర, కరోనా విపత్కర పరిస్థితుల్లో అందించిన సేవలను గుర్తించకపోవడం సరైంది కాదన్నారు. సంస్థ ఏడాదికి దాదాపు 600 కోట్ల రూపాయలు విదేశీ నిధులు తెచ్చుకొని జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహించేదని అలాంటి పరిస్థితులు నేడు లేకపోవడంతో ఆస్తులను అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఆర్డీటీ పరిరక్షణకు అఖిలపక్షం, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం ప్రారంభమైన సమయంలో అధికార తెలుగుదేశం పార్టీ తాము ఎఫ్‌సీఆర్‌ఏ సాధిస్తామని చెప్పుకొచ్చిందని అయితే ఆశించిన రీతిలో అడుగు ముందుకు పడలేదన్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం నడుస్తోందని నితీష్‌కుమార్, చంద్రబాబులో ఎవరోఒకరు మద్దతుఉపసంహరించుకుంటే నిమిషం కూడా నిలబడదని ఇలాంటి పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీకు వెళ్లి ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ సాధించకపోవడం ఆయన 40 సంవత్సరాల రాజకీయ అనుభవం దేనికోసమని ప్రశ్నించారు. ఆర్డీటీ పరిరక్షణ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తం చేస్తామని అందులో భాగంగానే ఈనెల 10వ తేదీన కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో లక్ష పోస్టుకార్డులు రాయడం జరుగుతుందన్నారు. కేంద్రం ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించేంత వరకు అవసరమైతే ఆర్డీటీకు బడ్జెట్‌లో కొంత నిధులు కేటాయించి సంస్థ శ్రీలంకకు తరలిపోకుండా పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు మీనుగ లలిత, మేకల సిద్ధప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు సి.పి.వీరన్న, ఎస్.తిప్పయ్య, మూలగిరిపల్లి ఓబన్న, జి.ఎర్రిస్వామిరెడ్డి, ఈడిగ ప్రసాద్, ఎం.బసవరాజు, సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, డిష్ సురేష్, పచ్చిరవి, వడ్డే ఆంజినేయులు, గంగాధర్, ఆరే రాజశేఖర్, సోమా శేఖర్, సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీనా, అబ్బాస్ రహిమాన్, సుధాకర్, ప్రజా, కుల, విద్యార్థి సంఘాల నాయకులు మీనుగ గోపాల్, మధుకర్, రాజశేఖర్, సాకే పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవ భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్






రథోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ , తిరుమడ వీధుల్లో పర్యటిస్తున్న జిల్లా ఎస్పీ



ఆలయంలో ప్రదానాచార్యులతో కలిసి సమీక్షిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, సిఐలు

**కదిరి, మార్చి 7 ప్రభాతవార్త**

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ ఏర్పాట్లను భద్రత పరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. శనివారం లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం డిఎస్పీ శివనారాయణస్వామి, సిఐలు డివి నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, సురేంద్ర, ఆలయ సిబ్బందితో కలిసి ఈ నెల 10న నిర్వహించనున్న రథోత్సవానికి సంబంధించి భద్రత ఏర్పాట్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. దేవాలయ పరిసర ప్రాంతాలు, రథం ప్రయాణించే మార్గం, ప్రధాన కూడళ్లను జిల్లా ఎస్పీ సందర్శించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే కార్యాలయ ఆవరణలో డిఎస్పీ శివనారాయణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు, కార్యనిర్వహణ అధికారి వెండి దండు శ్రీనివాసులు, సిబ్బందితో కలిసి రథోత్సవ ఏర్పాట్లపై సందర్శించారు. రథోత్సవ కార్యక్రమానికి ఆంధ్రతోపాటు, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాటల నుంచి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివచ్చే సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలన్నారు. రథోత్సవం జరిగే మార్గం ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జన సందోహాన్ని నియంత్రించడంతోపాటు ట్రాఫిక్ నిర్వాహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రథం తిరిగే ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో తాగునీరు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. దేవాలయ పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్స్ సర్వేలెన్స్ ద్వారా భద్రతను మరింత బలోపేతం చేయాలని డిఎస్పీకి సూచించారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు సురక్షితంగా దేవునిని దర్శించుకునేలా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించి పోలీసు నిబంధనలను పాటిస్తూ రథోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు. ఎస్పీతోపాటు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

# పీవీకేకే ఐటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి, బల్లా పల్లవిని సన్మానిస్తున్న పివికెకె ఇన్‌స్ట్యూట్ ప్రతినిధులు

**అనంతపురం, మార్చి 7 ప్రభాతవార్త బ్యూరో**

పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆటానమస్)లో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో ముందుకు సాగాలని ఆమె సూచించారు. సమాజంలో మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్.. మాట్లాడుతూ మహిళల సాధికారతకు విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ సమాజ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కళాశాలలో మహిళా విద్యార్థులు, సిబ్బందికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.దీప్తి జోర్ధానా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.కె.మనోహర్ రెడ్డి, శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.సుబ్బారావు, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డా.ఏ.పావని తదితరులు పాల్గొన్నారు.

# సింహవాహనంపై విహరించిన లక్ష్మీవేంకటరమణస్వామి



సింహవాహనంపై లక్ష్మీవేంకటరమణస్వామి

**యల్లనూరు, మార్చి 7 ప్రభాతవార్త**

యల్లనూరు మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన లక్ష్మీవేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవేంకటరమణస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం అర్చకులు విజయస్వామి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటరమణస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవాల్లో భాగంగా రాత్రి స్వామివారు సింహవాహనంపై మెయిన్‌బజార్, కోటవీధిలో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార యక్రమంలో ఆలయ ఇఒ ప్రసాద్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# భూముల శుద్ధి డాటెడ్ లాండ్స్ పై కలెక్టర్ సమీక్ష



సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ విభాగానికి సంబంధించిన సెక్షన్ 22ఏ నిషేధిత భూముల జాబితా శుద్ధి, ఆంధ్రప్రదేశ్ డాటెడ్ లాండ్స్ (ఆపరేషన్ ఇన్ రీ సెటిల్మెంట్ రిజిస్టర్ ) రూల్స్, 2017 కింద వచ్చిన అభ్యర్థనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు తహసీల్దార్లు పాల్గొన్నారు. జిల్లాలో సెక్షన్ 22తి జాబితా మార్పులకు మొత్తం 453 దరఖాస్తులు అందినట్లు సమావేశంలో వెల్లడైంది. వీటిలో 59 దరఖాస్తులు ఇంకా పరిశీలించాల్సి ఉండగా, 32 దరఖాస్తులు ప్రాసెస్‌లో ఉన్నాయి. 29 దరఖాస్తులు ఎస్ ఎల్ ఏ లోపల ఉండగా, 415 దరఖాస్తులు ఎస్ ఎల్ ఏ దాటి పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో 308 దరఖాస్తులు తహసీల్దార్ స్థాయిలో, 15 దరఖాస్తులు ఆర్డీఓ స్థాయిలో, 12 దరఖాస్తులు జాయింట్ కలెక్టర్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయి. 22(ఎ)డివిజన్ వారీగా చూస్తే ధర్మవరం డివిజన్‌లో 136 దరఖాస్తులు, డివిజన్ పుట్టపర్తి94 , డివిజన్‌లో 81కదిరి డివిజన్‌లో 112 పెనుకొండ డివిజన్‌లో 29 మడకశిర దరఖాస్తులు అందాయి. అదేవిధంగా డాటెడ్ లాండ్స్ క్లెయిమ్స్ సంబంధంగా జిల్లాలో మొత్తం 281 అభ్యర్థనలు అందాయి. వీటిలో 64 అభ్యర్థనలు ఎస్ ఎల్ ఏ లోపల ఉండగా, 216 అభ్యర్థనలు ఎస్ ఎల్ ఎ దాటి పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే 201 అభ్యర్థనలు తహసీల్దార్ స్థాయిలో, 15 అభ్యర్థనలు జాయింట్ కలెక్టర్ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటివరకు పుట్టపర్తి మండలంలో ఒక అభ్యర్థన ఆమోదించబడింది. డివిజన్ వారీగా డాటెడ్ లాండ్స్ క్లెయిమ్స్ వివరాలు ఇలా ఉన్నాయి., ధర్మవరం డివిజన్ - 113 కదిరి డివిజన్ - 77, పుట్టపర్తి డివిజన్ - 49 పెనుకొండ డివిజన్ - 9 మడకశిర , డివిజన్ - 3. ఈ సందర్భంగా కలెక్టర్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి ఎస్ ఎల్ ఏ లోపల పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్ని ఆర్డీఓలు మరియు తహసీల్దార్లకు ఆదేశించారు. మండల స్థాయిలో ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.